క్లుప్తంగా

వేములదీవి వెంకన్నకు ప్రత్యేక పూజలు


ప్రత్యేకాలంకరణలో వేంకటేశ్వర స్వామి

నరసాపురం రూరల్: మండలంలోని మేము లదీవి గ్రామం కాపుల కొడవలో ఉన్న వేంక టేశ్వర స్వామి ఆలయా నికి శనివారం భక్తులు పోటెత్తారు ఈ సంద ర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరిం చి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు ఆలయ ఆవరణలో నిర్వహించిన అన్నసమారాధనలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ప్రశాంతంగా ప్రత్యేక లోక్ అదాలత్


నరసాపురం కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధి కార సంస్థల ఆదేశాల మేరకు భూ సేకరణ కేసులు, మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులు పరిష్కారం నిమిత్తం శనివారం ప్రత్యే లోక్ అదాలత్ నిర్వహించారు. నరసాపురం పదో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయసేవా సంస్థ చైర్మన్ పి.విజయదుర్గ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం పలు కేసులను వాయిదా వేసినట్లు తెలిపారు. న్యాయవాది సభ్యుడు కొత్తపల్లి రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా దానయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం


జెండా వందనం చేస్తున్న విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం జాతీయ జెండా స్వీకరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయులు రాయపూడి భవానీప్రసాద్ మాట్లాడుతూ జాతీయ పతాకం అంటే ప్రతీ ఒక్క భారతీయుడిలో భక్తి, శ్రద్ధ, నిబద్ధత, బాధ్యతతో కూడిన ఒక రకమైన గర్వం కలుగుతుందన్నారు. 1947 జులై 22న త్రివర్ణ పతాకాన్ని జాతీయ జెం డాగా ఆమోదించిన రోజని అన్నారు. విద్యా ర్థులకు జాతీయ జెం ముఖ్య విషయాలు గురించి వివరించారు. అనంతరం విద్యార్థులతో జెండా వందనం చేయించారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి


ఇళ్ల నిర్మాణాల వివరాలు తెలుసుకుంటున్న ప్రత్యేకాధికారి విజయలక్ష్మి

మొగల్తూరు: ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి వి.విజయలక్ష్మి ఆదేశించారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా మండలంలోని పాతపాడు గ్రామంలో ఆమె పర్యటించారు. జగనన్న కాలనీలో 53 ఇళ్లు మంజూరు కాగా 30 ఇళ్ల నిర్మా ణాలు పూర్తయ్యాయని, మిగిలిన 23 మంది ఇం టి నిర్మాణాలు చేపట్టేలా అవగాహన కల్పిస్తు న్నామని హౌసింగ్ ఏఈ ఫణీంద్ర ఆమెకు వివరిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అందిస్తున్న సాయాన్ని వివరిం చి లబ్ధిదారులు త్వరతగతిన పనులు చేపట్టేలా చూడాలని సూచించారు. అనంతరం అదే గ్రామంలో నాడు–నేడు పథకంలో చేపట్టిన పాఠ శాల భవనాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చి ఉపాధ్యాయులకు పలు సూచనలు అందజే శారు. ఆమె వెంట తహసీల్దార్ జి.అనితా కుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు కొప్పాడ ఉమామహేశ్వరరావు, రామాని మహేష్, మల్లాడి రాజు, వీఆర్ఓ డేవిడ్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పాలకోడేరు: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటి వద్ద కోలుకుంటున్న ఎ.వీ రవెంకట నరసింహారావు (45) మృతి చెందినట్టు ఎస్సై నాళం శ్రీనివాసరావు శనివారం తెలిపారు. శృంగవృక్షం గ్రామానికి చెందిన వీరవెంకట నర సింహారావును గత నెల 19న విస్సాకోడేరు గ్రామంలో మినీ వ్యాను ఢీ కొట్టింది. ఆయన తలకు తీవ్ర గాయయమడంతో చికిత్స చేయిం చారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్టు కేసును మార్పు చేశామని పోలీసులు తెలిపారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

పాలకోడేరు: శృంగవృక్షం గ్రామానికి చెందిన తన భర్త డి.శేఖర్ బాబు కనిపించడం లేదంటూ భార్య రాహేలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు. శేఖర్ బాబు 2023 మే 17న తణుకు వెళ్తానని చెప్పి తిరిగి రాలేదు. తర్వాత ఎక్కడ వెదికినా ఆచూకీ లభించకపోవడంతో ఆయన భార్య పోలీసులను ఆశ్రయించింది.


యలమంచిలి: కనకాయలంకలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ప్రశాంతి


పెనుమంట్ర: మామిడూరులో రేషన్ కార్డు అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు


నరసాపురం రూరల్: వేములదీవి ఈస్ట్‌లో ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న నాయకులు, అధికారులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


పాలకొల్లు అర్బన్: వరిధనంలో కౌలు రైతు గుర్తింపు కార్డు అందిస్తున్న నాయకులు


పోడూరు: పెనుమదంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎంపీపీ సబ్బితి సుమంగళి


పెనుమంట్ర: జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

కలెక్టర్ పి.ప్రశాంతి

యలమంచిలి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి చెప్పారు. కనకా యలంక గ్రామంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష గ్రామ సభలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథ కాలు అమలు చేస్తుందని, వాటిని పొందేందుకు ఏ చిన్న చిన్న సాంకేతిక సమస్యలు ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించి ఆ పథకాలను వారికి చేరువ చేయడానికే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. పదో తరగతి, ఇంటర్ ఫెయిలైన విద్యార్థులు మళ్లీ స్కూల్, కాలేజీ లకు వెళితే వారికి కూడా అమ్మ ఒడి పథకం వర్తింపజేస్తామని ఆమె చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటర మణ, కనకాయలంక, పెదలంక సర్పంచ్‌లు మద్దా శ్రీనివా సరావు, తాళ్ల నాగరాజు మండల ప్రత్యేక అధికారి బి రమణ, తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్, ఎంపీడీఓ చివటం త్రిశూ లపాణి తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీలు, నవరత్న పథకాలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందించాకే ఎన్నికలకు వెళ్తామని మాజీ మంత్రి , వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పెనుమం ట్ర–1, మాముడూరు సచివాలయాల పరిధిలో ఆయా గ్రామ సర్పంచ్‌లు తాడిపర్తి ప్రియాంక ప్రసన్న, గూడూరి దేవేం ద్రుడు అధ్యక్షతన శనివారం సాయంత్రం నిర్వహించిన జగ నన్న సురక్ష గ్రామ సభల్లో శ్రీరంగనాథరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజల గురించి పట్టించుకోని చంద్రబాబు, పవ న్‌కల్యాణ్ వలంటీర్ల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. పెనుమంట్రలో 2413, మాముడూరులో 1551 ధ్రువపత్రాలు అందజేశారు. ఏఎంసీ చైర్‌పర్సన్ వి.వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, మండల పరిషత్ ఉపాధ్య క్షుడు వాసంశెట్టి కిరణ్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వీరవల్లి తాతాజీ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ తేతలి వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గండి రామారావు, చింతపల్లి మంగాదేవి, వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ కొవ్వూరి చిన్నారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు దాట్ల చంటిరాజు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో అర్హు లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎం పీపీ సబ్బితి సుమంగళి సాగర్ అన్నారు. పెనుమదం సచివాల యం–2 వద్ద శనివారం 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహిం చారు. సభలో ఎంపీపీ సుమంగళి సాగర్, ఎంపీడీఓ డి.సుహాసిని, సర్పంచ్ తానేటి బాబూరావు తదితరుల చేతుల మీదుగా లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. కార్యక్ర మంలో సొసైటీ చైర్మన్ కొర్రపాటి వీరాస్వామి, అప్పన్నచెరువు గ్రామసర్పంచ్ బీరా జ్ఞానకుమారి, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజ శేఖర్, ఏపీ ఎంపీడీఓ డి.సుహాసిని, తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణా రావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, ఉపసర్పంచ్ పితాని చిన్న, ఎంపీటీసీ సభ్యుడు చుట్టుగుల్ల ఆం జనేయులు, ఆర్‌వి కందుల రాంబాబు, పంచాయతీ కార్యద ర్శులు ఎస్.హనుమంతరావు, శేఖర్ పాల్గొన్నారు.

సురక్షతో ఉచిత సేవలు

నరసాపురం రూరల్: అర్హత కలిగి సాంకేతిక లోపం, ఇతర కారణాల వల్ల నిలిచిపోయిన సంక్షమ పథకాలు వందశాతం అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగ నన్న సురక్ష కార్యక్రమం సత్ఫలితాల నిస్తుందని ఎంపీడీఓ ఎన్వీ శివప్రసాద్‌యాదవ్, డిప్యూటీ తహసీల్దార్ బెజవాడ సీతారత్నం అన్నారు. శనివారం నరసాపురం మండలంలో ని ,ధర్బరేవు, వేములదీవిఈస్ట్ గ్రామాల్లోని సచివాలయాల వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ ఉం గరాల రమేష్‌నాయుడు, బాబుల్‌రాజు, తిరుమాని నాగరా జు, సర్పంచ్‌లు పెనుమత్స విజయలక్ష్మి (ధర్బరేవు), చిమ్మిలి నాగమల్లేశ్వరరావు (మర్రితిప్ప), సంగాని మోహనరావు (బియ్యపుతిప్ప), తిరుమాని శ్రీను (వేములదీవిఈస్ట్) తదిత రులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ పేద కుటుంబానికి మేలు చేయడానికే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షకు శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో నాయకులు చినమిల్లి చందు, మల్లాడి శ్రీనివాస్, మల్లాడి నాగలక్ష్మి, తిరుమాని రామకృష్ణం రాజు, దాసరి సువర్ణరాజు, ఒడుడు శ్రీను, చింతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ద్వారా పేదలకు లబ్ధి

పాలకొల్లు అర్బన్: మండలంలోని ఉల్లంపర్రు, వరిధనం గ్రామ సచివాలయాల వద్ద శనివారం , ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు, తహసీ ల్దార్ సీహెచ్ పెద్దిరాజు జగనన్న సురక్ష సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు లకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, చింతలపూడి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, డీసీ ఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ మం డల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు, సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, పంచాయతీ కార్యదర్శులు డీఎస్ పద్మాజీ రావు, ఓదూరి సూర్యప్రకాశరావు (రాజా), హిమబిందు, మాజీ సర్పంచ్ పెదపాటి హవీలా పాల్గొన్నారు.

గోదారమ్మా.. శాంతించమ్మా..!


నరసాపురంలో పరవళ్లు తొక్కుతున్న వశిష్ట గోదావరి

నరసాపురం రూరల్: నరసాపురంలో వశిష్ట గోదావరి పరవళ్లు తొక్కుతోంది. ఎగువ కురిసిన భారీ వర్షాలతో గత రెండు రోజు లుగా భద్రాచలం, ధవళేశ్వరం వద్ద నీటిమ ట్టాలు పెరుగుతుండడంతో నరసాపురం వశి ష్టగోదావరికి కూడా వరదనీరు తాకింది. ఇక్కడ గోదావరి ఎరుపు రంగులోకి మారిం ది. సుళ్లు తిరుగుతూ వేగంగా ప్రవహిస్తోంది. సముద్రపు ఆటు–పోటు ప్రభావం ఇక్కడ స్పష్టంగా కనపడుతుంది. సముద్రం ఆటు సమయంలో గోదావరి వేగం భయం గొలుపుతోంది. పోటు సమయంలో నీరు ఎగదన్ని గోదావరి బిగపట్టడంతో భయం గొలుపుతోంది. ప్రతీఏ టా ఈ తీరు కనపడు తూనే ఉంది. అయితే ఇటీవల ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు తీసుకున్న చర్యల వల్ల మంజూరైన నిధులతో ఏటిగట్ల పటిష్ట తకు కీలకమైన 30 శాతం పనులు పూర్తికావ డంతో ప్రజలు ప్రశాంతంగా ఉన్నార. 90 కిలోమీటర్ల పొడవున్న వశిష్ట గోదావరి 45వ కిలో మీటర్ నుంచి 90వ కిలో మీటర్ వరకూ నరసాపురం ఏటిగట్ల పరిరక్షణ శాఖ (కన్జ ర్వెన్సీ) పరిధిలో ఉంది. కుడిగట్టు పరిరక్షణ బాధ్యతను ఈ శాఖ నిర్వహిస్తోంది. గతేడాది వచ్చిన వరదకు నరసాపురం పట్టణ పరిధిలో పొన్నపల్లి వద్ద గండిపడే పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే చొరవతో రేయింబవళ్లు పని చేయడం వల్ల ఆ గండం గట్టెక్కింది. ప్రస్తుతం ఈ ప్రాంతం వద్ద రూ.26 కోట్లతో పటిష్టత పనులు జరుగుతున్నాయి. అలాగే మాధవాయిపాలెం, ముస్కేపాలెం, కాజ, ఈస్ట్ కుక్కిలేరు అవుట్‌పాల్ స్లూయిజ్‌లలో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ తీవ్రమైన వరద తాకిడికి తప్ప ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి అయితే లేదు. 45 కిలోమీటర్ల పొడ వునా ఎక్కడైనా ఏటిగట్టు బలహీనంగా ఉన్న చోట్ల ముందస్తు చర్యల కోసం నరసాపురం కన్జర్వెన్సీ ఏఈ ఉన్నతాధికారుల సూచనల మేరకు ఇసుక బస్తాలు, సర్వే బాదులు సిద్ధం చేసి ఉంచారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ సుందర రామిరెడ్డి, సబ్ కలె క్టర్ సూర్యతేజ, నరసాపురం తహసీల్దార్ ఫాజిల్, డిప్యూటీ తహసీల్దార్ సీతారత్నం లు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. అలాగే పోలీసు యంత్రాంగం కూడా అప్రమ త్తమైంది. జిల్లా ఎస్పీ రవిప్రకాష్, నరసా పురం డీఎస్పీ రవి మనోహరాచారి ఇతర సిబ్బంది కూడా గోదావరి వరద పరిస్థితు లను పర్యవేక్షించి వెళ్లారు. వరద ఉధృతి పెరిగి ఎలాంటి కష్టతరమైన పరిస్థితులను


ఇసుక బస్తాలను సిద్ధం చేస్తున్న దృశ్యం


ఒడ్డుకు చేరిన పడవలు

ఎదుర్కొనేందుకైనా రెవిన్యూ, పోలీస్ యం త్రాంగం సిద్ధంగా ఉన్నట్లు ప్రజలకు భరోసా ఇస్తున్నారు. నరసాపురం సబ్‌కలెక్టర్ కార్యాల యంలోనూ, భీమవరం జిల్లా కలెక్టర్‌కార్యాల యాల్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు ద్వారా రెవిన్యూ యంత్రాంగం వరద పరిస్థితులను తెలుసుకుంటుంది. ప్రస్తుతం భద్రాచలం, ధవళేశ్వరం వద్ద వరద తగ్గుముఖం పట్టినట్లు సమాచారం. అయితే రానున్న పన్నెండు గం టల వరకూ నరసాపురంలో వరద నీరు పెరు గుతూనే ఉంటుంది. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవకుండా ఉంటే రానున్న 24 గం టల్లో నరసాపురంలో వరద తగ్గుముఖం పడుతుంది.

విద్యార్థులకు పుస్తకాల అందజేత


పెనుగొండ: కొడమంచిలిలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సుంకర సీతారామ్


పెనుమంట్ర: శివరావు పేట స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న కర్రి సుభాషిణి

పెనుగొండ: ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి పేదలకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుం దని ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. శనివారం కొడమంచి లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రెండవ దశలో వచ్చిన పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

మార్టేరులో..

పెనుమంట్ర: మార్టేరు శివరావుపేట ఎంపీపీ పాఠశాలలో శనివారం జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి ఆర్థిక సహాయంతో విద్యార్థులకు నోట్ పుస్త కాలు, పలకలు, పెన్నులతో కూడిన విద్యాసామగ్రి కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టాకుమారి రాము, ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు, విద్యాకమిటీ చైర్మన్ బైరెడ్డి సత్తిబాబు, పాఠశాల హెచ్ ఎం ఒ.చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

బ్రాంచి రైల్వే లైన్‌లో పెరిగిన గూడ్స్ రైళ్లు

ఆకివీడు: మెయిన్ లైన్‌లో ఏలూరు వద్ద వంతెన నిర్మాణంతో బ్రాంచి రైల్వేలైన్‌కు గూడ్సు రైళ్లు, మూడు ఎక్స్‌ప్రెస్ రైళ్లను మళ్లించారు. నిడదవోలు నుంచి భీమవరం మీదుగా గుడివాడ, విజయవాడ వైపునకు రైళ్లు వెళుతున్నాయి. రెండు రోజులుగా గూడ్స్ రైళ్ల సంఖ్య బ్రాంచి లైన్‌లో పెరగడంతో ట్రాక్ ఆపరేషన్ ఒత్తిడిని తట్టుకునేందుకు పలు రైల్వే స్టేష న్లలో గూడ్స్ రైళ్లను నిలుపుదల చేస్తున్నారు. ఈ నెల 21న నిడదవోలు నుంచి రామవరప్పాడు వరకు ప్రతి స్టేషన్‌లో ఒక గూడ్స్ రైలు నిలిచిపోయి, సమ యానుకూలంగా వెళ్లింది. ఈ లైన్‌లో రైళ్ల రద్దీ పెరి గింది. ప్రతి రోజూ నడిచే రైళ్లకు మార్గం కల్పిస్తూ, గూడ్స్ రైళ్లను ఆయా స్టేషన్లలో పావుగంట నుంచి రెండు మూడు గంటల వరకు నిలుపుదల చేయా ల్సిన పరిస్థితి వచ్చిందని రైల్వే అధికారి ఒకరు తెలి పారు. ఇటీవల గూడ్స్ రైలు, ఎక్స్‌ప్రెస్‌రైళ్లు ఢీకొన్న ఘటన తరువాత గూడ్స్ రైళ్ల వేగానికి క్లాం వేసి, ఆయా స్టేషన్లలో కొద్ది సేపు నిలుపుదల చేస్తున్నామ ని, ఆపరేషన్ ఒత్తిళ్లు లేకుండా మార్గం సుగమం చేస్తున్నామని వివరించారు. గూడ్స్ రైళ్ల రాకపోకలు పెరగడంతో ఆయా రైల్వే గేట్ల వద్ద ప్రజలు, వాహ నచోదకులు పడుగాపులు పడాల్సి వస్తోంది. అను కూలమైన చోట్ల అండర్ టన్నెల్స్ నిర్మించాలని రైల్వే శాఖను కోరుతున్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం

పెనుగొండ: విద్యార్థుల భవిష్యత్‌ను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో గురువులతో పాటు, వారి తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంటుందని ఎస్వీకేపీ అండ్ పితాని వెం కన్న జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వెంకట రామ సూర్యనారాయణ అన్నారు. జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం పురస్కరించుకుని శనివారం పాఠశా లలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కర్రి మోనాలిషా శ్రీవేణు, మాను పాటి శృతి, బొరుసు రాజేష్‌ల తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. 50వ వసంతంలోకి అడుగిడిన ఎస్వీకేపీ విద్యా సంస్థలోని సదుపాయాలను పెనుగొండ పరిసర ప్రాంతాలకు చెందిన వారిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదం డ్రులను పాలకవర్గ అధ్యక్షుడు పితాని సూర్యనారయణ, సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు, కోశాధికారి ఉద్దగిరి లవకుమార్ అభినందిం చారు. కార్యక్రమంలో కేవీ రమణమూర్తి, ఎస్.బాల చంద్రుడు, జీవీవీ సుబ్బా రావు, పి.సత్య శ్రీనివాస్, కె.సోనీకుమారిలు పాల్గొన్నారు.

జొన్నలగరువులో ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరం


జొన్నలగరువులో రోగులను పరిక్షిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషి యన్ శిబిరాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డా. నవ్య జీవన్ అన్నారు. పాలకొల్లు మం డలం జొన్నలగరువులో శనివారం ఫ్యామి లీ ఫిజీషియన్ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి మందులు అందజేశారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకో వాలని సూచించారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారి ఇళ్లకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆరోగ్య విస్తరణాధికారి కె ప్రభాకర్, ఎంఎల్‌హెచ్‌పీ పి సుజిత, ఏఎన్‌ఎం ఎస్.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి స్థల వివాదం

నరసాపురం రూరల్: రెవెన్యూ, పోలీసు అధికారుల మధ్య తలెత్తిన స్వల్ప స్థల వివాదం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. నరసాపురం సబ్ కలెక్టర్ కార్యా లయ సమీపంలో ఉన్న నరసాపురం టౌన్ పోలీస్టేషన్, సర్కిల్ కార్యాలయం ఖాళీ స్థలం తమదని స్థానిక పోలీస్ అధికారులు, అది రెవెన్యూ పరిధిలోనిదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం ఉన్నతాధికారుల దృ ష్టికి చేరింది. ఈ సమస్యను పరిష్కారం అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు.

ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించాం


నక్కావారిపాలెంలో వృద్ధునికి ఫించన్ అందిస్తున్న భాగ్యలక్ష్మి (ఫైల్)

కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విదులు నిర్వహించాం. కరోనా ఉధృతంగా ఉన్న సమయంలో కూడా తెగించి ప్రతీ ఇంటికి వెళ్లి ఫించన్ అందించా. మొగల్తూరు పంచాయతీ నక్కావారిపాలెంలో నా పరిధిలో బయటకు వెళ్ల డానికి కూడా బయపడే పరిస్థితి. అటువంటి సమయంలో మాస్క్ కట్టుకుని మరీ ఇంటింటికీ వెళ్లి పింఛన్ ఇచ్చాం. కష్టకాలంలో మనం ఇచ్చే నగదు ఉప యోగపడుతుందని అనుకున్నాను. ఆ సమయంలో లబ్ధిదారులు చూపిం చిన ఆత్మీయత ఇప్పటికీ మర్చిపోలేను.

– భాగ్యలక్ష్మి, వలంటీర్, నక్కావారిపాలెం

వలంటీరే నా ప్రాణాలను కాపాడాడు


కొక్కిరాల సత్యనారాయణ, సాలిపేట, మొగల్తూరు

వలంటీరే నాప్రాణాలను కాపాడాడు. కరోనా సమయంలో నాకు అనారోగ్యంగా ఉంది. ఆ సమయంలో వలంటీర్ విషయం తెలుసుకుని వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. వైద్య సిబ్బంది పరిక్షలు చేసి కరోనా సోకినట్లు తెలిపి ఇంట్లోనే ఉండమని, బయటకు రావద్దని చెప్పారు. నాకు మారులు ముగ్గురు ఇతర ప్రాంతాలలో ఉండడంతో వారు వచ్చే అవకాశం లేదు. దీంతో మా వలంటీర్ రాజేష్ ప్రతీ రోజు మా ఇంటికి వచ్చి కూరలు, పం డ్లు, మందులు, అందించేవాడు. 15 రోజులకు నేను ఆరోగ్యంగా ఉండటంతో వైద్య సిబ్బంది మరోసారి పరిక్షలు నిర్వహిం చి కరోనా లేదని తేల్చారు. ఆ సమయంలో వలంటీర్ రాజేష్ లేకపోతే నేను ప్రాణాలతో భయటపడలేను.

– కొక్కిరాల సత్యనారాయణ, సాలిపేట, మొగల్తూరు